గౌ॥.................................................................................................................. గారికి

..................................................................................................................

..................................................................................................................

ఆర్యా!

**విషయం : విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో చదివేటటువంటి మరియు పాఠశాలకు రాలేనటువంటి ప్రత్యేక అవసరాలు గల పిల్లల (చెవిటి, మూగ, అంధులు, మానసిక వైకల్యం, సెరిబ్రల్‌పాల్సి) కోసం ప్రత్యేక విద్యలో ఉపాధ్యాయ శిక్షణ పొందిన వారిని శాశ్వత ప్రాతిపదికన ప్రత్యేక డి.ఎస్సీ ద్వారా ప్రత్యేక ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలనే విషయం గురించి...**

-0-

పై విషయానుసారం ఐఇఆర్‌టిఎఫ్ తమ దృష్టికి తీసుకువచ్చునది ఏమనగా! మేము ప్రత్యేక విద్యలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులం. మేము 1984 సం॥ నుండి ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక విద్య ఉపాధ్యాయ శిక్షణ పొంది నిరుద్యోగులుగా ఉంటున్నాము. ఇన్నాళ్ళకు విద్యాహక్కు చట్టం దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ప్రవేశపెట్టడం ద్వారా వికలాంగులైన పిల్లల కోసం కూడా పాఠశాలల్లో ప్రత్యేక ఉపాధ్యాయులను శాశ్వత ప్రాతిపదికన నియమించాలని కోరుతున్నాము. మన రాష్ట్రంలో 2010 బడిబాట కార్యక్రమంలో పాఠశాలలో చదివేటటువంటి ప్రత్యేక అవసరాలు గల పిల్లల సంఖ్య 1,88,652 గా గుర్తించారు. అలాంటి వారికి ప్రభుత్వ నినాదం అందరికి విద్య అందరితో విద్య అని అంటున్నారు. కాని వీరి కోసం, పాఠశాలలకు రాలేని పరిస్థితులలో ఉన్నటువంటి ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఒక్క ప్రత్యేక ఉపాధ్యాయుడు కూడా సమాజంలో రెగ్యులర్‌గా నియమించబడలేదు. ఆర్.వి.ఎం. (ఎస్.ఎస్.ఏ) వారు ప్రతి మండలానికి ఇద్దరు ప్రత్యేక ఉపాధ్యాయులను (ఐఇఆర్‌టి) కాంట్రాక్టు పద్ధతిన నియమించి పాఠశాలకు రాలేనటువంటి సి.డబ్ల్యు.ఎస్.ఎన్. పిల్లలకు హెచ్.బి.ఇ. ద్వారా 15 మందిని తీసుకుంటున్నారు. కాని ఒక మండలంలో సరాసరిగా సిడబ్ల్యుఎస్‌ఎన్ పిల్లల సంఖ్య 100కు తక్కువగా ఉండదు. కాని 15 మందికే హెచ్.బి.ఇ. ద్వారా విద్యను అందిస్తే మిగతావారి పరిస్థితి ఏమిటి? వారికి విద్య ఎవరు అందిస్తారు. ఎలా అందిస్తారు. ఆర్.వి.ఎం. వారు ప్రతి సిడబ్ల్యుఎస్‌ఎన్ పిల్లవానికి నెలకు 4సార్లు మాత్రమే విద్యను అందిస్తున్నారు. వారిని హెచ్‌బిఇ నుండి నార్మల్ స్కూల్‌కి మెన్‌స్ట్రీమ్ చేసి తర్వాత అక్కడ పాఠశాలలో స్పెషల్ ఎడ్యుకేటర్ లేకపోవటం వలన ఆ పిల్లలు డ్రాప్ ఔట్ గా మిగిలిపోతున్నారు. కాబట్టి అలాంటి పిల్లలకి విద్యాపరంగా న్యాయం జరగాలంటే ప్రత్యేక విద్యలో ఉపాధ్యాయ శిక్షణ పొందిన అభ్యర్థులను డిఎస్సీ ద్వారా శాశ్వత ప్రాతిపదికన నియమించాలి. ఐఆర్‌టి లను రెగ్యులర్ చేయాలి, ఆర్.వి.ఎం. లో ఉన్న వికలాంగుల విద్యను ప్రాథమిక విద్యలోకి విలీనం చేసినప్పుడే

*(Cont...2)*

ఆర్.వి.ఎం నినాదం. అందరూ చదవాలి – అందరూ ఎదగాలి అనే నానుడి విజయవంతం అవుతుంది. లేకుంటే కొందరే చదవాలి. కొందరే ఎదగాలి అని అర్థం వస్తుంది.

ఈ మధ్య కాలంలో ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం అక్కడ హైకోర్టు ఇచ్చిన ఆదేశం ప్రకారం ప్రతి పాఠశాలలో ఒక ప్రత్యేక ఉపాధ్యాయుల పోస్టును మొత్తం 6,000 పోస్టులను రెగ్యులర్ పద్ధతిన భర్తీ చేసినది. ఒక దేశంలో ఉన్న వికలాంగులకు ఒక రాష్ట్రంలో విద్య సక్రమంగా అందిస్తుంటే మరియొక్క రాష్ట్రంలో ఎందుకీ వ్యత్యాసం.

డిపిఇపి, ఎస్ఎస్ఏ, ఆర్విఎం ఇలా ప్రభుత్వాలు ప్రాజెక్ట్‌కి పేర్లు మార్చుతూ వస్తుంది కాని మా తలరాతలు ఎవరు మార్చలేకపోతున్నారు. 14 సం॥లుగా వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారు. వయస్సు దాటిన వారు, ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగానికి అవకాశం లేక సేవాభావంతో సిడబ్ల్యుఎస్ఎన్ పిల్లలకి సేవ చేస్తుంటే ప్రభుత్వం గుర్తించుటలేదు. ఈ మధ్యలో కొత్తగా టెట్, డిఎస్సీలకు, వయస్సు దాటిన (40 సం॥) వారు చాలా మంది ఉన్నారు. కాబట్టి అలాంటి వారి కోసం ప్రభుత్వం డిఎస్సీ లో స్పెషల్ పోస్టులు భర్తీ చేస్తూ ఆర్విఎం లో గత 14 సం॥లుగా పనిచేస్తున్న వారికి వెయిటేజ్ మార్కుల ఇవ్వాలి, వయస్సు సడలింపు ఇవ్వాలని కోరుతున్నాము.

విద్య హక్కు చట్టం ద్వారా సాధారణ పిల్లలు పొందుతున్న అనేక విద్యా అవకాశాలు ఈ సిడబ్ల్యుఎస్ఎన్ పిల్లలు పొందలేకపోతున్నారు. ఉదా॥ ఒక గ్రామంలో 10 మంది సాధారణ పిల్లలు ఉంటే ఒక ఎస్.జి.టి డిఎస్సీ ద్వారా నియమిస్తున్నారు. కాని అదే గ్రామంలో 20 మంది సిడబ్ల్యుఎస్ఎన్ ఉన్నా ఒక ప్రత్యేక ఉపాధ్యాయున్ని కూడా నియమించుటలేదు. సాధారణ పిల్లలకి 1 కి.మీ. పరిధిలో ఒక పాఠశాలను ఏర్పాటు చేస్తున్నారు. మరి సిడబ్ల్యుఎస్.ఎన్ పిల్లలకి జిల్లాకు ఒక పాఠశాల కూడా లేదు ఎందుకీ వ్యత్యాసం. కావున ఇటువంటి పిల్లలకి విద్యను అందించే ఉపాధ్యాయులను ప్రభుత్వ పాఠశాలల్లో నియమించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

## : డిమాండ్స్ :

1. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వారి సంఖ్యకు అనుగుణంగా ప్రత్యేక విద్యలో ఉపాధ్యాయ శిక్షణ పొందిన వారిని శాశ్వత ప్రాతిపదికన డిఎస్సీ ద్వారా భర్తీ చేయాలి.
2. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు విద్యను అందించే ప్రత్యేక ఉపాధ్యాయులను ప్రత్యేక డిఎస్సీ ద్వారా నియమించాలి.
3. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో వికలాంగుల విద్యార్థుల కోసం ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించాలి.
4. గత 14 సం॥లుగా పనిచేస్తున్న ఐఇఆర్టి లను క్రమబద్ధీకరించాలి.

**ధన్యవాదములతో...**

| | | |
|---|---|---|
| **(ఎన్. రామకృష్ణ)** | **(మహ్మద్ అబ్బాస్)** | **(జి. బాబు)** |
| అధ్యక్షులు | గౌరవాధ్యక్షులు | ప్రధాన కార్యదర్శి |